TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 156 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.31.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు.జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్.

### వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం.
### జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 30: జగిత్యాల జిల్లా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని ఎస్పీ పేర్కొన్నారు.నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

పోలీసుల సూచనలు, నిబంధనలు

1. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటా0.
2. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం.
3. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది.
4. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
5. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
6. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
8. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
9. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే



వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.

10. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉ ల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు జిల్లా ప్రజల సహకరించాలని కోరారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## జీవో 252లో కొన్ని సవరణలు చేయండి

### -మంత్రి పొంగులేటికి వర్కింగ్ జర్నలిస్ట్ ప్రతినిధి బృందం అభ్యర్ధన





హైదరాబాద్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 30: జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.

మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార మరియు పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జీవో పై చర్చించడంతో పాటు వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమ సంఘం ముఖ్యుల సమావేశం, 252జీవో ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, జర్నలిస్టుల నుండి వ్యక్తం అవుతున్న అభ్యంతరాలు, జీవో లో లోటుపాట్లపై చర్చించి, కొన్ని సవరణలు అవసరమనే అభిప్రాయానికి వచ్చినట్లు మంత్రితో తెలిపారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులతో డెస్క్ జర్నలిస్టులందరికీ కాకుండా కొందరికి మాత్రమే న్యాయం జరిగేదని, ప్రస్తుతం అలా కాకుండా బస్ పాస్ లతో సహా ప్రభుత్వం కల్పించే ప్రతి సంక్షేమ పథకం రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులనే తేడా లేకుండా, ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి డెస్క్ జర్నలిస్టుకు వర్తింపజేసేలా జీవో లో సవరించాలని ఆయన కోరారు. కేబుల్ టీవీ ఛానెల్స్ కు సంబంధించి, జీవో లో పేర్కొన్న అస్పష్టతను సరిచేయాలన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు మండలానికి ఒకటి కాకుండా, సదరు మండలంలో ప్రధాన డేట్ లైన్ లను గుర్తించి, వాటి ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేందుకు జీవో ను సవరించాలని కోరారు. చిన్న పత్రికలకు సర్క్యులేషన్ ఆధారంగా జిల్లాల్లో కూడా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు.

ప్రధాన పత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెల్స్ కు కార్డుల కుదింపు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, కెమెరా జర్నలిస్టులకు వారి కార్యాలయాల సిఫారసుల మేరకు అందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషా కనక, ఇతర భాషల సర్క్యులేషన్ లతో, గ్రేడింగ్ లతో వాటిని పోల్చకుండా, ఉర్దూ పత్రికలు సర్క్యులేట్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కేటగిరి క్రింద జిల్లా, మండల స్థాయిల్లో ఉర్దూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేలా జీవో లో పొందుపర్చాలని కోరారు.

వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డులు పొందడానికి, జీవో లో పేర్కొన్న వృత్తి అనుభవాన్ని కొంత తగ్గిస్తూ సవరించాలని మంత్రిని ఆయన కోరారు. టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, త్వరలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి, ఏమైనా లోటుపాట్లుంటే సరిచేసుకుందామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కె. శ్రీకాంత్ రెడ్డి, వి.యాదగిరి, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, ఎం.డి.గౌస్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శంకర్ గౌడ్, రాష్ట్ర చిన్న, మద్య తరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ తదితరులు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే సూచనలను పరిశీలిస్తాం

జీవో 252పై తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం లిఖిత పూర్వకంగా చేసిన సూచనలను పరిశీలిస్తామని, మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సమావేశాన్ని నిర్వహించి జర్నలిస్టు సంఘాల అభిప్రాయాలు స్వీకరిస్తామన్నారు.

## బీఆర్ఎస్ఎల్పీ ఉప నేతగా హరీశ్‌రావు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: శాసన సభలో భారత రాష్ట్ర సమితి శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) ఉప నేతలు (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు)గా మాజీమంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పటోల్ల సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నియమించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023, డిసెంబర్ ఏడో తేదీన అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్ మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు బీఆర్ఎస్ఎల్పీ ఉపనేతలను నియమించారు. శాసన మండలిలో బీఆర్ఎస్ శాసనమండలిపక్ష ఉప నేతలు (డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు)గా మాజీ మంత్రి ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించామని తెలిపారు. మండలిలో బీఆర్ఎస్ విప్‌గా దేశపతి శ్రీనివాస్ ఉంటారని పేర్కొన్నారు.






# నాగోబా జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా







అదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ ని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే చారిత్రక కేస్లాపూర్ నాగోబా జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దేవాలయం దర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే జనవరి 18న మహా పూజతో జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తారని అంచనా వేస్తూ, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. తదుపరి సమీక్షా సమావేశంలోగా ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీపాలు అమర్చాలని, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, అత్యవసర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, నాగోబా జాతరకు వచ్చే గిరిజనులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మన రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వస్తున్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ, ముత్నూరు, హర్కాపూర్ తదితర రహదారులను సరిచేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబా ఆలయంలో ప్రతిమను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర ప్రాంగణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

## ఐటిడిఏ పిఓ యువరాజ్ మార్మాట్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ ఆర్. స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) యువరాజ్ మార్మాట్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన భోజనాన్ని నిర్దేశిత మెనూ ప్రకారం అందించకపోవడం, భోజన నాణ్యత లోపించడం, కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు సరిపడా భోజనం ఇవ్వకపోవడం వంటి అంశాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై నిర్వహించిన ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, పాఠశాల హాజరు పట్టికలో వాస్తవానికి కంటే ఎక్కువ మంది విద్యార్థుల హాజరును నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ప్రయత్నించినట్లు కూడా గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న ప్రాజెక్ట్ అధికారి హెడ్‌మాస్టర్ ఆర్. స్వర్ణలతను తక్షణమే సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సందర్భంగా పీఓ స్పష్టం చేశారు.

# వినియోగదారులకు నిరంతర విద్యుత్- ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్

## ఆదిలాబాద్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వెల్లడి

**ప్రకృతి వైపరీత్యాలు, నిర్వహణ సమయంలోనూ నిరంతర సరఫరా.**
**ఒక సబ్ స్టేషన్ ఆగిపోయినా మరో దాని ద్వారా విద్యుత్ అందజేత.**
**33 KV మరియు 11KV లైన్లలో ఇంటర్ లింకింగ్ పనులు వేగవంతం.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని ఆదిలాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ R. శేషారావు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు (Maintenance) చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'ఇంటర్ లింక్ లైన్' (Inter-link line) వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా ఒక 33/11KV సబ్ స్టేషన్ నుండి మరొక 33/11KV సబ్ స్టేషన్‌కు, ఒక 33KV లైన్ నుండి మరొక 33KV లైన్‌కు అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు . దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని ఎస్.ఈ. తెలిపారు. ఇప్పటి వరకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ అంతరాయ సమయం తగ్గిందని చెప్పారు . ఆదిలాబాద్ సర్కిల్ పరిధిలోని మొత్తం 51 33/11KV సబ్ స్టేషన్లకు , 33KV లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చాలావరకు ఇప్పటికే పూర్తి చేశామని ఆయన చెప్పారు. మిగిలిన ఇంటర్లింకింగ్ లైన్ల మరియు సబ్‌స్టేషన్స్ పనులు కూడా పురోగతి లో ఉన్నాయని, దానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. భవిషత్తులో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# రహదారి భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి: సమిష్టి కృషితో జిల్లాలో మాదకద్రవ్యాలను నిర్మూలించవచ్చు: జిల్లా కలెక్టర్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రహదారి భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించాలనీ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ?మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆయన రహదారి భద్రతా, మాదక ద్రవ్యాల నిర్మూలన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు శాఖ, R&B శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించి ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (Black spots) గుర్తించి రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న వాహనాలపై, నిబంధనలు పాటించని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.? రోడ్ సేఫ్టీ మంత్–2026లో హెల్మెట్ ర్యాలీ, ఆటో రిక్షా ర్యాలీ, వైద్య శిబిరాల వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పంజాబ్ చౌక్ సమీపంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పోలీస్ శాఖ గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను మరమ్మత్తులు, భద్రత చర్యలు చేపట్టాలని సుమారు రూ. 33.00 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు.

గుర్తించిన ప్రధాన బ్లాక్ స్పాట్స్

1) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో మంకాపూర్ వద్ద
2) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో హర్కాపూర్ వద్ద
3) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లి శివారులో
4) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లిలోని ప్రభుద్దనగర్ వద్ద
5) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో పులిమడుగు వద్ద
6) ఉట్నూర్ – ఇంద్రవెల్లి రోడ్డులో పోచమ్మ గుడి వద్ద
7) గుడిహత్నూర్ – ఉట్నూర్ రోడ్డులో శంకర్ గూడ వద్ద
8) పాత ఎన్ హెచ్–7 (వయా వాంకిడి) మహబూబ్ ఘాట్ సెక్షన్ వద్ద
9) ఆదిలాబాద్ – తలాయిగూడ రోడ్డులో హస్నాపూర్ గ్రామం వద్ద

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జాతీయ రహదారి వెంబడి భీంసరి, చాందా–టి తదితర ప్రాంతాల్లోని దాబాల వద్ద లారీలు, ఇతర వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్‌ఏఐ (NHAI), దాబాల యజమానులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో లేదా 'ట్రక్ లే బై' (Truck lay by) లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన పై జిల్లా కలెక్టర్ సమీకిస్తూ, సమిష్టి కృషితో జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలించవచ్చని అన్నారు. ప్రతి కళాశాలలో పోలీసు, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులతో ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా మాదకద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి–అడిక్షన్ సెంటర్లలో చేర్పించి చికిత్స అందించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి పండించిన, వాడిన చట్టపరమైన కేసులు నమోదు చేపట్టడం జరుగుతుందని, దళారుల మాయమాటలు నమ్మి గంజాయి పండించవద్దన్నారు. గంజాయి పండించడం ద్వారా ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని, జిల్లా నందు గంజాయి నిర్మూలనకై పటిష్టమైన నిఘా వ్యవస్థ అమలులో ఉందని,

గంజాయి రవాణాకు పాల్పడినట్లయితే చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు మద్యం షాపులను నందు మద్యాన్ని, మెడికల్ షాపు నందు ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేధిత డ్రగ్స్ అందించకుండా తగు చర్యలను తీసుకోవాలని తెలియజేశారు.

ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మున్సిపల్, రవాణా, పోలీస్, విద్యా, వైద్యం, వ్యవసాయ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ రాజార్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయడంపై సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (DLAC) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆహార భద్రత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను 90 రోజుల్లోగా తప్పనిసరిగా పరిష్కరించాలి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత అమలులో జిల్లా విద్యాశాఖ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖలు పరస్పర సహకారంతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఆహార భద్రత ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాల కోసం జిల్లా నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, దాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గత త్రైమాసికంలో ఆహార భద్రతా శాఖ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, తనిఖీలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, బాసర జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ టి. నాయక్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ బి. ప్రత్యూష, తదితర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ని పరామర్శించిన జిల్లా కలెక్టర్ ..



సంతాపం వ్యక్తం చేస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




రాజీ ఎమ్మెల్యేను కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్

**నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ ముధోల్ మాజీ ఎమ్మెల్యే,జీ విట్టల్ రెడ్డి,కూతురు సులోచన, అనారోగ్యాకారణాలవల్ల మూడు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మంగళవారం నాడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. కలెక్టర్ వెంట భైంసా తాసిల్దార్ ప్రవీణ్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.**

# సర్పంచులకు నూతన సంవత్సర గ్రీటింగ్స్

ఆలేరు :అమృత్ తెలంగాణ: ఆలేరు నియోజకవర్గం లో 8 మండలాల్లో గెలుపొందిన సర్పంచులకు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రీటింగ్స్ తోపాటు స్వీట్ బాక్స్ అభినందిస్తూ లెటర్ అందజేస్తున్నట్టు ప్రభుత్వ విత్ బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం నవతెలంగాణ రిపోర్టర్లు మొరిగాడి మహేష్ పేరబోయిన నరసింహులు మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లగా గ్రీటింగ్స్ అందజేసి ఈ విషయాన్ని చెప్పారు. నూతన సంవత్సరంలో గెలుపొందిన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లు రెట్టింపు పూత్సాహంతో ప్రజా సంక్షేమం కోసం గ్రామాలు అభివృద్ధి చెందేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా అందర్నీ కలుపుకొని ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందడుగు వేయడంలో కలిసి పని చేద్దాం అన్నారు.ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడాలి ప్రజా ప్రతినిధులుగా ప్రజల బాగోగులు మాత్రమే నిరంతరం చూడాలన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్, సీపీఐ(ఎం), సిపిఐ, బిజెపి, సిపిఐ ఎంఎల్ పార్టీలు తారతమ్యం లేకుండా సర్పంచ్ లందరికీ నియోజకవర్గ అభివృద్ధి నిధులను ప్రభుత్వ నుండి పంపిణీ చేయిస్తానన్నారు. గెలుపొందిన అన్ని పక్షాల సర్పంచులు సమస్యలు ఉంటే తన వద్దకు నేరుగా రావచ్చని రాజకీయాలను మనసులో పెట్టుకోవద్దన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు బిఆర్ఎస్, సీపీఐ(ఎం), సిపిఐ, బిజెపి, సిపిఐఎంఎల్ పార్టీల నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకోవాలి......
# రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని....




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్, తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకునే విధానంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. పలు అనుమానాలు నివృత్తి చేశారు. రాష్ట్ర స్థాయిలో నోడల్ అధికారులు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటారని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకొని వార్డుల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రేపు సాయంత్రం

ఐదు గంటలలోగా వార్డు ల వారీగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసేందుకు పనులు చేయాలని సూచించారు వీడియో కాన్ఫరెన్స్ లో నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2026 సంవత్సర క్యాలెండర్‌ను గౌరవనీయ జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.



ఏ డి సి సి బ్యాంకు క్యాలెండర్ ని ఆవిష్కరిస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో రైతులు, సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందించడంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో బ్యాంక్ సేవలను మరింత విస్తరించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. బ్యాంక్ అధికారులు 2026 సంవత్సరంలో బ్యాంక్ చేపట్టనున్న కార్యక్రమాలు, సేవల విస్తరణపై కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి (DCO) బి. మోహన్, బ్యాంక్ ఇన్‌చార్జ్ సీఈఓ చి. రవి, జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు, ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంలో జిల్లా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశానికి హాజరైన సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ముడి సామాగ్రి, మ్యాన్ పవర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లభించిన అనుమతులు, వివిధ దశల వారిగా నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా కూడా ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో ప్రధాని నరేంద్రలిమోడీ ఫోటో అమర్చాలి

## ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు.....



ఎంపీడీవోకి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్, జి డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి బిజెపి మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, అధ్యక్షతన స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీఓ పుష్పలత,కు ప్రతి గ్రామ పంచాయతీ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఫోటో స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,లి ఫోటోలను పెట్టాలని వినతి పత్రం అందజేశారు. మండల బిజెపి అధ్యక్షులు బర్కుంట నరేందర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం ద్వారానే జరుగుతుంది కావున నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యమంత్రి ఫోటో ఏవిధంగా పెడతారో అదేవిధంగా దేశ ప్రధాని ఫోటోను మరియు స్థానిక ఎమ్మెల్యే ఫోటోలు పెట్టాలని తెలపడం జరిగింది.మరో వారం రోజుల్లో ఫోటో లు పెట్టకపోతే మా మండల శాఖ ఆధ్వర్యంలో ఫోటోల ను మేమే స్వయంగా ప్రతి గ్రామ పంచాయతీ లో పెడతామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మిట్టపల్లి రాజేందర్, దత్తురాం, గంగారాం, సుదర్శన్ రెడ్డి,పల్లపు రాజు, నారాయణ, హన్మాండ్లు,శంకర్, అశోక్,రఫీ పాల్గొన్నారు

# సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సదర్మట్ బ్యారేజీ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మామడ డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ మిగిలి ఉన్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మిస్తున్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యారేజీ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని తెలిపారు. మిగిలి ఉన్న చిన్న చిన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ బ్యారేజీ వినియోగంలోకి వస్తే దాదాపు 18 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరం అని వివరించారు. ఆయకట్టు రైతులకు అధికారులు బ్యారేజీ నిర్మాణం, ఆయకట్టు వివరాలు మ్యాపుల ద్వారా వివరించారు. పలువురు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ బ్యారేజీ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గోదూరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

## అలరించిన శాంతినికేతన్ స్కూల్ చిన్నారుల వేషాదరణ నృత్య ,కోలాట ప్రదర్శన






స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ డిసెంబర్ 30 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం లాగే ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహణలో మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు ,శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు, శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలుమంగ లక్ష్మి అమ్మవార్ల వేషాధరనలో చిన్నారులు అద్భుత ప్రదర్శన చేశారు, భక్తి పాటలతో చిన్నారులు డ్యాన్స్ కోలాట ప్రదర్శన ద్వారా స్వామివారి పల్లకి సేవ అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు భక్తులను విశేషంగా ఆకర్షించాయి, భజన భక్తులు భజన పాటలతో భక్తులను ఆధ్యాత్మికంగా ఉర్రూతలూగించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి రాజేష్ ,ఉపసర్పంచ్ ఓంకార్ లక్ష్మణ్ ఆలయ పూజారి లక్ష్మణమూర్తి, మహిళలు పెద్దలు , గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు మా గ్రామంలో అత్యంత వైభవంగా నెల రోజులపాటు మబ్బుల పూజలు ధనుర్మాస కార్యక్రమము ముక్కోటి ఏకాదశి వేడుకలు ఎక్కడ లేని విధంగా అత్యంత అంగరంగ వైభవంగా ప్రతి యేట నిర్వహిస్తామని దేవాలయ కమిటీ అధ్యక్షులు తైదపెల్లి రాజు తెలియజేశారు



స్వామి వారి వేషాధరణలో అలరించిన శాంతినికేతన్ చిన్నారులు

# ముక్కోటి ఏకాదశి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎల్టి మహేందర్ రెడ్డి



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని స్వామి వారికి సుప్రభాత సేవ,అభిషేక అలంకరణ మరియ బక్తులకు స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఆలయ అర్చకులునరేష్ పంతులు,మరియ గ్రామస్తులు ఆలయ కమిటీ సబ్యులు వెంకటి, ,రాజులశంకర్,రాజు, ప్రమోద్,స్వామి,విశాల్,ప్రశాంత్, శంకర్ పటేల్,శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## లాయర్ / మరో పక్క సర్పంచ్ వకీల్ సాబ్ మానవత్వం .




బ్లడ్ డొనేట్ చేస్తున్న కుంటాల సర్పంచ్ గజేందర్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ నిర్మల్ కోర్టులో లాయర్ గా పని చేస్తూ మానవ హక్కులకోసం పోరాడుతూ, చట్టపరమైన సలహాలు ఇవ్వడమే కాకుండా,పేదలకు, నిస్సహాయులకు సహాయం చేయడంలో ముందుంటున్నారు... న్యాయవాదిగా కేవలం వృత్తికే అంకితం కాకుండా,మానవసేవగా భావించి...మరోవైపు తను పుట్టి పెరిగిన ఊరు ఋణం ఎలాగైనా తీర్చుకోవాలని సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి ఊరు బాగోగుల కోసం నిరంతరం శ్రమిస్తూ.. రక్తం అవసరం అనగానే క్షణం ఆలోచించకుండా ముందుకు వచ్చారు నిర్మల్ జిల్లా కుంటాల మండల వాసి గజేందర్( సర్పంచ్) మంగళవారం నిర్మల్ జిల్లా స్వప్న హాస్పిటల్ లో అర్చన అనే పేసెంట్ కు B+ రక్తం కావాలి అని అనగానే వెంటనే వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు.. పలువురు కుంటల మండల వాసులు అభినందిస్తున్నారు

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

యాదగిరిగుట్ట : గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు డిసిసి అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సూచించారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలం సర్పంచుల ఫోరం ఎన్నిక ఆయన సమక్షంలో నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మల్లాపురం సర్పంచ్ మంగ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా మాసాయిపేట సర్పంచ్ కల్లెం జహంగీర్ విజయ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి సర్పంచ్ ఒగ్గు రవళి, సహాయ కార్యదర్శిగా చిన్న గౌరాయపల్లి సర్పంచ్ బోగ లక్ష్మీనారాయణలు, కోశాధికారిగా లప్పునాయక్ తండ సర్పంచ్ గాశిరాం నాయక్ ఎన్నికయ్యారు.

## లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

ఏసీబీ వలలో మండల సర్వేయర్ బాలకృష్ణ......



ఏసీబీకి చిక్కిన సర్వేయర్ బాలకృష్ణ, అసిస్టెంట్ నాగరాజు,

నిర్మల్ జిల్లా డిసెంబర్ 31 అమృత్ తెలంగాణ : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ వలలో మండల సర్వేయర్ బాలకృష్ణ, అసిస్టెంట్ నాగరాజు, శాంతినగర్ ఎక్స్ రోడ్డులో 15 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు కొండాపూర్ కు చెందిన మేకల చిన చిన్నయ్య ల్యాండ్ సర్వే చేసేందుకు 15వేల లంచం డిమాండ్ చేసిన సర్వేయర్ ఎంసీ ని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్న ఏసీబీ అధికారులు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన సర్పంచ్




ఆలేరు :అమృత్ తెలంగాణ: టంగుటూరు గ్రామంలో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 150 మంది పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యాక్షన్ ఎయిడ్ ప్రతినిధులు శివలింగం,కవిత,మాధవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్,ఉపసర్పంచ్ భూపెల్లి అక్షయ - రాజు హాజరై విద్యార్థులకు తమ చేతుల మీదుగా బ్యాగులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.గ్రామంలోని పిల్లలకు అవసరమైన సహాయాన్ని అందించడంలో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జన్నే రవి,గ్రామస్థులు జన్నే పాండు,జూకంటి మధు,జూకంటి గణేష్,కల్లెపు నరేష్,జూకంటి బాబు, కల్లెపు శేఖర్,బండి గణేష్,భూపెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భైంసా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ డిసెంబర్ 30 అమృత్ తెలంగాణ భైంసా మున్సిపాలిటీకి చెందిన కార్మికుల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. మంగళవారం భైంసా మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ కార్మికులతో మాట్లాడుతూ, వారి సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.



భైంసా మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ఎమ్మెల్యేను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన సభ్యులు



జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 30: జిల్లా ప్రెస్ క్లబ్ నూతన సభ్యులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను, నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ జగిత్యాల ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణరెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబేర్, కట్కూరి సంతోష్, దిండిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నోరా ఫతేహి.. స్పెషల్ షో అదుర్స్..!



బాలీవుడ్ స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది హాట్ బ్యూటీ నోరా ఫతేహి. మోడల్ గా కెరియర్ మొదలు పెట్టి మ్యూజిక్ వీడియోస్ తో బీ టౌన్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేసిన ఈ అమ్మడు సౌత్ సినిమాల్లో కూడా స్పెషల్ అప్పియరన్స్ ఇస్తుంది. ఐటం సాంగ్స్ చేస్తే తనే చేయాలి అన్న రేంజ్ లో నోరా ఫతేహి గ్లామర్ షో ఉంటుంది. ఎలాగు అమ్మడు చేస్తున్న సాంగ్స్ కూడా సినిమాకు ప్లస్ అవుతున్నాయి.. సినిమాలు మంచి ఫలితాలు అందుకోవడంతో నోరాకి డిమాండ్ పెరుగుతూ వచ్చింది. బాలీవుడ్ లో మాత్రమే కాదు తెలుగులో కూడా నోరా స్పెషల్ సాంగ్స్ అలరిస్తున్నాయి. స్టార్ సినిమాలో స్పెషల్ సాంగ్ అంటే ఎవరైనా హీరోయిన్ చేస్తే ఓకే లేదంటే నోరాని దించేస్తున్నారు మన వాళ్లు. ఈ అటెన్షన్ ని మరింత కొనసాగించాలని సినిమాలో సాంగ్స్ తోనే కాదు సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో కూడా రెచ్చిపోతుంది నోరా ఫతేహి. రీసెంట్ గా ఫ్రెండ్స్ గ్యాంగ్ తో బోట్ షికారు వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసిన అమ్మడు లేటెస్ట్ గా రెడ్ హాట్ డ్రెస్ లో ఆడియన్స్ ని టెంప్ట్ చేసేలా అందాల కిక్ ఇస్తుంది. గ్లామర్ ట్రీట్ అందిచడంలో తన స్టైల్ వేరే అని చాటిచెబుతున్న నోరా తన ఫోటో షూట్స్ తో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. బాలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూ వస్తున్న నోరాకి లేటెస్ట్ గా తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు సినిమాలో ఛాన్స్ వచ్చినట్టు తెలుస్తుంది. అ సినిమాలో అమ్మడికి స్పెషల్ సాంగ్ ఆఫర్ ఇచ్చారట డైరక్టర్ క్రిష్. తెలుగులో బాహుబలిలో ఇరుక్కుపో సాంగ్ చేసి తెలుగు ఆడియన్స్ ని అలరించిన నోరా ఇక మీదట ఎలాంటి ఛాన్స్ వచ్చినా చేస్తానని అంటుంది. మ్యూజిక్ వీడియోస్ స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఆమె మోడల్ గా కూడా మంచి క్రేజ్ తెచ్చుకుంది. అయితే ఎక్కువగా అమెని స్పెషల్ ఐటం సాంగ్స్ తోనే క్రేజ్ తెచ్చుకోవడంతో అమ్మడికి అలాంటి అవకాశాలే ఇస్తున్నారు. ఏది ఏమైనా నోరా చేస్తున్న ఈ అందాల ప్రదర్శకి చూస్తుంటే అమ్మడికి హీరోయిన్ ఛాన్స్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఏముంది కొద్దిగా ప్రాక్టీస్ చేస్తే ఇప్పుడు డ్యాన్స్ చేసి అలరించినట్టే అప్పుడు యాక్టింగ్ తో కూడా ఆకట్టుకుంటుంది నోరా.

## చిన్న గౌను వేసుకున్న పెద్ద పాప..!

ఆర్జీవితో ఒక చిన్న ఇంటర్వ్యూ చేసి సూపర్ పాపులర్ అయిన భామ అరియానా గ్లోరీ.. ఆ క్రేజ్ తోనే బిగ్ బాస్ సీజన్ 4 ఛాన్స్ కూడా అందుకుంది. ఆ సీజన్ లో తన అదిరిపోయే స్ట్రాటజీలతో.. ఆట తీరుతో అందరిని మెప్పించింది. బిగ్ బాస్ ఇమేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకున్న భామల్లో అరియానా ఒకరు. బిగ్ బాస్ నుంచి వచ్చాక అరియానా రేంజే మారిపోయింది. హౌస్ లో ఉన్నప్పుడే ఆడపులి అనిపించుకున్న అరియానా షో తర్వాత వరుస ఛాన్సులతో సత్తా చాటుతుంది. బిగ్ బాస్ సీజన్ 4 తర్వాత బిగ్ బాస్ నాన్ స్టాప్ లో కూడా అరియానా అలరించింది. ఓటీటీ సీజన్ లో కూడా అరియానా తన మార్క్ చూపించింది. ఇక బిగ్ బాస్ సీజన్ 5లో ఎలిమినేటెడ్ కంటెస్టెంట్స్ ఇంటర్వ్యూస్ చేయగా సీజన్ 6 కోసం ఆమె బీబీ కేఫ్ ఎపిసోడ్స్ చేస్తుంది. హౌస్ లో జరిగే విషయాల పట్ల తన పాయింట్ ఆఫ్ వ్యూ చెబుతూ ప్రతిరోజు రివ్యూ ఇస్తుంది అరియానా. దాదాపు హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ ఎంత సంపాదిస్తున్నారో బీబీ కేఫ్ ద్వారా రోజుకి భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటుందట అరియానా. ఇదేకాకుండా అమ్మడు తన సోషల్ మీడియా ఫోటోలతో ఇంకొంత క్రేజ్ తెచ్చుకుంటుంది. గ్లామర్ షోలో అషు రెడ్డి అంత కాకపోయినా తొడల అందాల వరకు చూపిస్తూ అదరగొడుతుంది అరియానా. లేటెస్ట్ గా అరియానా ఓ చిన్న గౌనులో ఇచ్చిన ఫోజులు తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అరియానా ఈ స్టిల్స్ సోషల్ మీడియాలో ఆమె ఫ్యాన్స్ ని తెగ నచ్చేశాయి. ఓ పక్క బీబీ కేఫ్ కి హోస్ట్ గా చేస్తూ మరోపక్క ఇలా సోషల్ మీడియాతో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది అరియానా. బిగ్ బాస్ వల్ల కెరియర్ సెట్ రైట్ చేసుకున్న వారిలో అరియానా ముందు వరసలో ఉంటుంది. యూట్యూబ్ యాంకర్ గా మొదలైన తన కెరియర్ ఇప్పుడు



స్టార్ మా లో మోస్ట్ వాంటెడ్ బిగ్ బాస్ ఇంటర్వ్యూస్ హోస్ట్ గా క్రేజ్ తెచ్చుకుంది. మధ్య మధ్యలో అమ్మడు చేస్తున్న గ్లామర్ షో ఆమెకు ఎక్స్ ట్రా మైలేజ్ వచ్చేలా చేస్తున్నాయి. ఏది ఏమైనా బిగ్ బాస్ షో ద్వారా లాభ పడ్డ వారిలో అరియానా పేరు మారుమోగుతుంది. బిగ్ బాస్ కి వెళ్లాలనుకునే వారికి అరియానా ఆఫర్లు చూసే స్ఫూర్తి పొందుతారని చెప్పొచ్చు. ఎన్నాళ్లని ఇలా స్మాల్ స్క్రీన్ మీద ఉంటాం.. సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ చేయదా అంటే.. దానికి ఇంకాస్త టైం ఉంది. సరైన పాత్రలు రావాలి కదా అంటుంది అరియానా.

## బాలయ్య కోసం ఆ బ్యూటీని దించేస్తున్నారా?

నందమూరి బాలకృష్ణ 'అఖండ' బ్లాక్ బస్టర్ హిట్ తరువాత మళ్లీ ఫామ్ లోకి వచ్చేసిన విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకొవడమే కాకుండా వసూళ్ల పరంగానూ బాలయ్య సినిమాల్లో సరికొత్త రికార్డుని సృష్టించింది. ఈ మూవీ అందించిన సక్సెస్ జోష్ లో వున్న నందమూరి బాలకృష్ణ అదే ఊపుతో 'క్రాక్' ఫేమ్ గోపీచంద్ మలినేని సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తోంది. ఇటీవలే ఈ భారీ యాక్షన్ డ్రామాకు 'వీర సింహారెడ్డి' అనే టైటిల్ ని ఫైనల్ చేసిన విషయం తెలిసిందే. అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మూవీలో నందమూరి బాలయ్య సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ లో మరింత పవర్ ఫుల్ గా కినిపించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ నేపథ్యంలో ఈ మూవీని 2023 సంక్రాంతికి భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు మేకర్స్ తీసుకురాబోతున్నారు. ఇప్పటికే ఈ మూవీని సంక్రాంతి బరిలో



నిలుపుతామని ప్రకటించిన చిత్ర బృందం త్వరలో రిలీజ్ డేట్ ని ప్రకటించబోతోంది. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో వరలక్ష్మి శరత్ కుమార్ మలయాళ నటి హనీ రోజ్ కన్నడ నటుడు దునియా విజయ్ లాల్ రవిశంకర్ చంద్రిక రవి నటిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ ని పూర్తి చేస్తున్న చిత్ర బృందం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేసి త్వరలోనే ప్రమోషన్స్ ని ప్రారంభించబోతున్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## బుల్లితెర భామ బోర్డర్ దాటేస్తుంది..!



కొంతమంది భామలు సిల్వర్ స్క్రీన్ పై మెరవాలన్న కలలు ఉన్నా వారికి అవకాశాలు రాకనో లేక వచ్చిన వాటితో సరిపెట్టుకోవాల్సి వచ్చో కానీ వెండితెర మీద కెరియర్ కొనసాగించలేదు. సిల్వర్ స్క్రీన్ పై లక్ కలిసి రాకపోయినా బుల్లితెర మీద మాత్రం సంచలనాలు సృష్టిస్తారు. స్మాల్ స్క్రీన్ పై స్టార్ కేజ్ తెచ్చుకున్న యాక్ట్రెస్ అంకిత లోఖండె. ఏక్తా కపూర్ సూపర్ హిట్ సీరియల్ పవిత్ర రిష్ట సీరియల్ లో నటించిన అమ్మడు ఆ తర్వాత వరుస సీరియల్స్ చేస్తూ సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఒకానొక దశలో బుల్లితెర మీద హయ్యెస్ట్ రెమ్యునరేషన్ అందుకున్న వారిలో అంకిత ఒకరిగా నిలిచారు. ఇక సీరియల్స్ చేస్తున్న టైం లోనే హీరో సుశాంత్ సింగ్ రాజ్ పుత్ తో కొన్నాళ్లు డేటింగ్ లో ఉంది అంకిత. అయితే ఏడాది తర్వాత వాళ్లిద్దరు మళ్లీ ఎవరి దారి వారు చూసుకున్నారు. అంకిత 2019లో మళ్లీ బిజినెస్ మ్యాన్ విక్కీ జైన్ తో ప్రేమలో పడ్డది. 2021లో అతన్ని పెళ్లాడింది. ఓ పక్క సీరియల్స్ లో చేస్తూనే మరోపక్క సినిమాల ప్రయత్నాలు చేసింది అంకిత. లీడ్ హీరోయిన్ గా కాకపోయినా మణికర్ణిక బాగి 3లో నటించింది అమ్మడు. స్మాల్ స్క్రీన్ పై కెరియర్ సూపర్ జోష్ లో ఉండగా సినిమాలు ఫోటో షూట్స్ మాత్రమే కాకుండా తన ఫోటో షూట్స్ తో ఆకట్టుకుంటుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com